ప్రజాశక్తి

Vol. 5, no. 26

(Dec. 27, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 5, no. 26

(Dec. 27, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No: M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 5 | బుధవారం 27-12-44 | సంచిక 28

★ మనరాజకీయాలు

నాయకుల్ని విడుదలచేసి జాతీయప్రభుత్వం స్థాపించాలి

బ్రిటిష్ లేబర్‌పార్టీలో ప్యాసైన తీర్మానం

— కంభంపాటి సత్యనారాయణ

"భారతీయులు స్వతంత్రంగా జాతీయప్రభుత్వాన్ని స్థాపించుకునే అవకాశం కలిగిస్తే, ఫాసిజంపై మన మిప్పుడు సాగిస్తున్న యుద్ధానికి మేలు సమకూరుతుంది; ఫాసిస్టు ప్రతికూల బలాలన్నింటినీ కేంద్రీకరించి పనిచేయడానికి వీలు కలుగుతుంది. అందువల్ల, ఫాసిస్టు ప్రతికూల ఆశయానికి భారతీయుల సహకారం పొందేటందు కత్యవసరమైన జాతీయప్రభుత్వ స్థాపనకు బ్రిటిష్ ప్రభుత్వం ముందంజవేయాలి. అందుకు భారతీయ నాయకులందరితోను ప్రభుత్వం సంప్రతింపులు ప్రారంభించి, ప్రతిష్టంభనను అంతమొనర్చాలని యీ సభవారు హెచ్చరిస్తున్నారు. ఈ సంప్రతింపులు కొనసాగడానికి వీలుగా, రాజకీయనాయకుల్ని విడుదల చెయ్యాలని మేం కోరుతున్నాం."

— డిసెంబరు 15 వ తేదీని లండన్‌లో జరిగిన బ్రిటిష్ లేబర్‌పార్టీ మహాసభ గావించిన తీర్మానం యిది.

యుద్ధం ప్రారంభమయాక మొట్టమొదటిసారి, బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతినిధులు తమ నాయకుల అభివృద్ధినిరోధక పోకడను ధిక్కరించి, యీ తీర్మానాన్ని ప్యాసుచేశారు. 1942 లోనూ, 1943 లోనూ జరిగిన సమావేశాలలో యీ తీర్మానంమీద వోటింగుజరిగి, వీగిపోతూ ఉండేది. ప్రభుత్వ పాలసీని సమర్థించే నాయకులకు మెజారిటీ వచ్చేది.

అయినా, సాధారణసభ్యులు తమ పట్టువిడువలేదు. దేశం అంతటా ఎడతెగని ప్రచారం చేశారు. చివరకు ఈయేడు మహాసభలో మెజారిటీ సంపాదించారు. చర్చిల్ ప్రభుత్వానికి దాసోహం అనే లేబర్ నాయకుల విధానాన్ని ఓడించివేశారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, డా౹ గ్లైవ్ బ్రిడ్జెవ్ యిలా అన్నారు: "మనది మహత్తరమైన జాతి కావచ్చును. మన యుద్ధనౌకలు మహాసముద్రాలలో నిరాఘాటంగా ప్రయాణం చేయగలుగవచ్చు. మనసేనలు ఒక దేశంనుంచి మరో దేశానికి సాగిపోవచ్చు. కాని, ఇండియాలో ఇప్పుడున్న దారిద్ర్యం, నిస్సహాయత, ఇలాగే వున్నంతకాలం మన కార్మికోద్యమానికి మన ప్రజలకు ఒక పెద్ద కళంకం ఏర్పడుతూంది. మనం మనకున్న బలాన్నంతా వినియోగించి ఈ యుద్ధంలో పోరుసల్పాలి. దేశీయ సమస్యలు మనకెంత ముఖ్యమో, భారతదేశ సమస్యకూడా మనకంతే ముఖ్యం."

లూన్ మిరిల్‌టన్‌సతి ఉపన్యసిస్తూ, యిలా పలికింది: "భారతసమస్యా పరిష్కారానికి తాళంచెవి దౌనింగ్‌స్ట్రీట్‌లో (ప్రభుత్వ కార్యాలయం) దాచబడిఉంది. చర్చిల్ క్విబెక్ సమావేశానికి వెళ్ళగలడు; వాషింగ్టన్ సమావేశానికి వెళ్ళగలడు; కాసబ్లాంకా వెళ్ళగలడు; టెహరాన్, మాస్కో నగరాలకు వెళ్ళగలడు. ఇలాగే, ఇండియా విషయంలో కూడా, ప్రభుత్వాని కేమాత్రం ఆసక్తి ఉన్నప్పటికీ, ఢిల్లీకి ఎందుకు పయనమై వెళ్ళకూడదు? భారతీయ నాయకులతో ఎందుకు సంప్రతింపులు జరపకూడదు?"

చర్చలో, ప్రభుత్వపాలసీని సమర్థిస్తూ వాకర్ ఉపన్యసించాడు. కాని ప్రతినిధులతన్ని మాటిమాటికి గేలిచేశారు. ఇండియాలో ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (రాయిస్టుల అధికారంలో ఉన్న కార్మికసంస్థ) ను ప్రశంసిస్తూ ఉపన్యసించినప్పుడు "ప్రభుత్వం దానికి ధనసహాయం చేస్తోందికాదా!" అని ప్రశ్నించారు. సమావేశానికి అధ్యక్షతవహించిన ప్రొఫెసర్ లాస్కీ (పార్టీకార్యనిర్వాహకవర్గంలో సభ్యుడు) సహితం వోటింగు అయిపోయాక యిలా అన్నారు: "లేబర్‌పార్టీ మహాసభ అత్యధికసభ్యుల మెజారిటీతో, వెంటనే కార్యాచరణకు పూనుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించడం నాకు సంతోషాన్ని కలిగించింది. భారతదేశ సమస్యను పరిష్కరించడాని కిదొక్కటే మార్గం అని నేను నమ్ముతున్నాను."

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భారతదేశ సమస్య యితర సమస్యలతోబాటు ప్రధానస్థాన మలంకరించబోతూందని లేబర్‌పార్టీ ప్రతినిధులంటున్నారు. బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ తరఫున ప్రచురింపబడే "డెయిలీవర్కర్" పత్రిక యిలా వ్యాఖ్యానించింది:

"భారతదేశం విషయమై బ్రిటిష్ కార్మికవర్గం ప్రభుత్వ విధానాన్ని యెంతతీవ్రంగా వ్యతిరేకిస్తున్నదో యీ తీర్మానం వల్ల తెలుసుకోవచ్చు...... జపానుకు వ్యతిరేకంగా జరిగే ఈ యుద్ధంలో విజయం ఇంకా ముందున్నదనే యదార్థాన్ని యీ మహాసభ ఖచ్చితమైన తన వైఖరిని ప్రకటించడం ద్వారా తెలియజేసింది. భారతీయులకు ప్రధానమైన హక్కులను మనం యివ్వకపోతే, యుద్ధంపట్ల భారతీయులు తప్పకుండా అనుమాన దృష్టితోనే చూస్తారు."

బ్రిటన్‌లో, లేబర్‌పార్టీ నాయకుల్ని ధిక్కరించి మెజారిటీ సంపాదించడం సాధారణపరిస్థితుల్లో ఎంత కష్టమో అందరికీ తెలిసినవిషయమే. కాని బ్రిటన్‌లో నేడుపరిస్థితులు విపరీతమైన వేగంతో మార్పుచెందుతున్నాయి. హిట్లరు మూకలతో పోరుసల్పిన గ్రీకు ప్రజలు తమ అభివృద్ధి నిరోధక ప్రభుత్వానికి వ్యతిరేకంగా, స్వాతంత్ర్యం కొరకు జరిపే పోరాటంలో బ్రిటిష్ ప్రజాసామాన్యం దిగ్భ్రమ చెందింది. గ్రీక్ ప్రజలపట్ల చర్చిల్ ప్రదర్శించిన పాడు వైఖరి వారిలో అసహ్యాన్ని కలుగజేసింది. దీనితో ఒక్కసారి అసంతృప్తి అంతా భగ్గున బద్దలైంది. ఫలితం, గ్రీక్ సమస్యపై తీర్మానం ప్యాసుకాగానే, భారతదేశ సమస్య చర్చకు వచ్చింది. తమనాయకులు ప్రభుత్వానికి లొంగిపోతూ, ఏవిధంగా స్వాతంత్ర్య సమరాలను నాశనం చేస్తున్నారో ప్రతినిధులు ప్రత్యక్షంగా చూచారు. అట్టి పాలసీని ఒక్క సమ్మెటదెబ్బతో ఓడించారు.

ప్రభుత్వవిధానంలో మార్పు అనవసరమని, నాయకుల్ని విడుదల చేయనవసరంలేదనీ, ఇండియామంత్రి 21 వ తేదీని పార్లమెంటులో జవాబిచ్చాడు. వైస్రాయికూడా కలకత్తా ఉపన్యాసంలో యీ ధోరణినే ప్రకటించాడు. కాని, భారతదేశ భవిష్యత్తును నిర్ణయించగలవారు వీరుకాదు. లేబర్ పార్టీ తీర్మానం పటికాగితపు తీర్మానంకాదు. యుద్ధంలో సర్వత్యాగాలుచేసి, ఉత్కృష్టం గాపనిచేసేవారు బ్రిటిష్ పాలకవర్గంకాదు; బ్రిటిష్ సామాన్యప్రజలు. ప్రభుత్వ పాలసీని గుడ్డిగా అనుసరిస్తే, క్రిందటి యుద్ధంలో తాముచేసినత్యాగాలు ఏ విధంగా వృథాఅయాయో, అలాగే యిప్పుడు తాము చేసే త్యాగాలుకూడా సత్ఫలితాలకు దారితీయవనే విషయం బ్రిటిష్ ప్రజాసామాన్యం గుర్తించింది. (మిగతా 6 వ పేజీలో)

★ సంపాదకీయం

ధాన్య సేకరణవిధానం

ప్రభుత్వం యీ మధ్య కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో మెట్టధాన్యాల సేకరణ విధానం అమలుజరిపింది. జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు వగైరా మెట్టధాన్యాలను, రైతులవద్ద అదనంగా వున్నవాటినిప్రభుత్వమే కంట్రోలుధరలకు కొని, కంట్రోలు ధరలకే ప్రజలకు అందచేయడం యీ స్కీము యొక్క లక్ష్యం. కాని ఈ నెల 12 వ తేదీ వెలువడిన గెజెటులో పై ఉత్తరువును ప్రభుత్వం రద్దుచేసింది. అందుకు కారణము మాత్రం చూపలేదు.

కడపజిల్లా కలెక్టరు ఒకసభలో మాటాడుతూ "యీ సంవత్సరం పంటలు బాగా పండాయి కాబట్టి ధాన్యసేకరణ విధానం అక్కరలేదని చెప్పినట్లు 7 వ తేదీ "హిందూ" పత్రికలో ప్రకటించబడింది. అనగా ఈ యేడాది బాగా పండాయని, ప్రజలకు కంట్రోలు ధరలకు ఆహారం సప్లయిచేయాలనిన బాధ్యతను ప్రభుత్వం వదలుకుంటోందన్నమాట. ఇంతేగాదు, శిస్తులు, మక్తాలు చెల్లించడానికి రైతులు యిప్పుడు ధాన్యం అమ్ముచూస్తున్నారు. ధాన్యం ధరలు కంట్రోలు ధరల కంటె చాలా తక్కువకు పడిపోయాయి. జొన్నల బస్తా(3 మణుగు) కంట్రోలురేటు రు. 18—0—0 లు. వుంటే, రాయలసీమలో రు. 14, 15 లకు పడిపోయింది వర్తకులు యీ అదను చూచుకొని, రైతులవద్ద చౌకగా ధాన్యాన్ని కొనివేస్తున్నారు. తరువాత అధికలాభాలకు అమ్ముకుందామని వారు నిల్వచేస్తున్నారు.

ఇలాంటి సమయంలో, ప్రభుత్వం ధాన్యసేకరణ విధానం రద్దుచేయడమంటే ఎంత అనర్థదాయకమో చూడండి: ఒక వైపున కంట్రోలు ధరలకంటె ఖరీదులు పడిపోయి రైతులు నష్టపడతారు, రెండోవైపు నిల్వవ్యాపారస్తులు అధికలాభాలు గుంజుతారు ముందు ముందు ఖరీదులు హెచ్చి, ప్రజలకు ఆహారపదార్థాలు దొరకక నానా అవస్థలు పడతారు.

అందుచే ప్రజలను నిల్వవ్యాపారస్తులకు అప్పగించే తమ పాలసీని మద్రాసు ప్రభుత్వం మానాలి రైతులవద్ద నుండి ధాన్యాన్ని కంట్రోలు ధరలకు కొనేకొనాలి. తద్వారా ప్రజలకు ఆహారం కంట్రోలుధరలకు అందేటట్లు గ్యారంటీ చేయాలి. ఇదొకటే ప్రజలను కరువునుండి కాపాడే మార్గం. రైతులకు న్యాయమైన ధర గిట్టేవిధం.

★

బెల్లం ఉత్పత్తిపై నిర్బంధాలు తొలగించాలి

పంచదారమిల్లులున్న కొన్ని ప్రాంతాలలో చెరుకును గానుగఆడి బెల్లం వండటాన్ని మద్రాసు ప్రభుత్వం నిషేధించింది. ఇలా చేయడంతో ఆయా పంచదార మిల్లులకు ఎంత చెరుకుసరిపోతుందో అంతకుమించిన చెరుకుపంటను బెల్లం ఆడకుండా అరికడుతోంది. ఇందువల్ల క్రిందటియేడాది వైజాగ్ జిల్లాలో చాల చెరుకు వృథాగా పోయింది. ఉదాహరణకు గతయేడాది కిర్లంపూడి పంచదార మిలుకోసం ప్రభుత్వం 23000 టన్నుల చెరుకును కమాండీరుచేస్తే, 7000 టన్నులు మాత్రం ఆడగలిగింది. చివరకు ప్రభుత్వం రైతులకు కొంత నష్టపరిహారం యిచ్చుకోవలసి వచ్చింది.

ఈసంవత్సరంకూడ తుమ్మపాలెం (వైజాగ్) కిర్లంపూడి (తూర్పుగోదావరి) ఫ్యాక్టరీయేరియాలలో వైజాగ్‌జిల్లాలో అనాలోచితంగా ప్రభుత్వం ఎక్కువ చెరుకును కమాండీరు చేసింది. ఇందువల్ల రైతులు అనవసర యిబ్బందులకు గురి అవుతున్నారని రాష్ట్రరైతుసంఘ కార్యదర్శి నండూరి ప్రసాదరావుగారు వ్రాస్తున్నారు. మిల్లుయజమానులు తమ మిల్లులకు కావలసినచెరకును రైతులవద్ద కంట్రాక్టుకు తీసుకొన్నారు. కాని ఇంకా ఎంతోచెరుకుఅదనంగాకమాండీరుచేయబడిఉంది. ప్రభుత్వఆర్డరు ప్రకారం, దానితో బెల్లం వండకూడదు. ఈ విషయమై మిల్లుయజమానులు, రైతులు కలసి అదనపు చెరుకును బెల్లంగా తయారుచేసికోడానికి అనుమతి యివ్వవలసిందని కోరుతున్నారు. రెవిన్యూ అధికారులవద్దకు రాయబారాలు వెళ్ళినట్లుకూడా కార్యదర్శిగారు వ్రాస్తున్నారు.

ప్రభుత్వం యీవిషయమై వెంటనే తగుచర్యతీసికోవాలి. కిందటి ఏడాదివలె చెరుకు నష్టంగాకుండా, అదనపు చెరుకును బెల్లంవండుకోడానికి వెంటనే రైతులకు అనుమతి యివ్వాలి.

*

ఇటలీప్రజల ఆశామూర్తి ఎర్కోలీ

ముస్సోలినీ పతనమైన తర్వాత, ఇటలీ రాజకీయాలలో "పాల్మిరోటోగ్లియాట్టి." అనే ఒక క్రొత్తవ్యక్తి పేరు వినబడుతూ వచ్చింది. ఇతడు ఇటలీదేశపు కమ్యూనిస్టు నాయకుడు. అంతర్జాతీయకమ్యూనిస్టునాయకులలోఒకరు. టోగ్లియాట్టికి మరొకపేరు "ఎర్కోలీ." ఈ పేరే ప్రపంచ కార్మికవర్గమంతా ఎరిగిన పేరు. ఈనాడు ఇటలీలోను, ఖండఖండతరాలలోను మిత్రరాజ్యాల తరపున పోరాడే ఇటలీ సైనికులు, ఎర్కోలీ నామాన్ని దినపత్రికలలో సగర్వంగాను,అనక్తితోను, చూస్తూవుంటారు.

జననం

ఎర్కోలీ 1893 మార్చి 26 వ తేదీన జినోవా నగరంలో జన్మించాడు. తల్లి దండ్రులు కొద్దిపాటిఆస్తి కలవాళ్ళు. ఎర్కోలీ యువకదశలోనే లాయర్ పరీక్షప్యాసయ్యాడు. కాని ఎన్నడూ ప్లీడరీ ఉద్యోగం చేయలేదు. 1914 లో సోషలిస్టు పార్టీలో చేరాడు. 1920 లో కమ్యూనిస్టుపార్టీ సభ్యుడయ్యాడు. తర్వాత ఇటలీ కమ్యూనిస్టుపార్టీకి నాయకత్వం వహించాడు.

బహుభాషాకోవిదుడు

ఎర్కోలీ చిన్నవయసులోనే మేధావి. పండితుడూ అనిపించుకున్నాడు. మాతృభాషలో మంచి సులభశైలి ఇతనికి అలవడింది. రష్యన్ భాషలో వ్రాయడమూ, చదవడమేకాకుండా, చక్కనిసాహిత్యధోరణి కూడా ఆయనకు అబ్బింది. ఫ్రాంసు,లాటిన్ దేశాల చరిత్రను గురించి, సంస్కృతిని గురించి ఇతనికి [illegible] ల జ్ఞానం అపారం. యూరప్‌లో ఇతనికి [illegible]షయంలో ఎవరూ సాటిరేరనవచ్చు. అచ్చమైన ఫ్రెంచి శైలిలో చక్కగ వ్రాయగలడు. స్పానిష్ యుద్ధ కాలంలో, ఆ దేశభాషలోనే ఉపన్యసించుతూ స్వాతంత్ర్య యోధులను ఉత్సాహపరిచేవాడు. ఇంతేగాదు. జర్మనుభాషలో చక్కగా చదవనూ వ్రాయనూ గలడు.

22 ఏళ్ళ ప్రవాసం

ముస్సోలినీ ప్రభుత్వంలోని ఫాసిస్టు దుండగీండ్రు ఎర్కోలీని అరెస్టుచేశారు. గుండెకు తుపాకులు గురిపెట్టి, "మీపార్టీరహస్యాలు చెబుతావా, లేదా?" అని అడిగారు. ఎర్కోలీ పెదవి విప్పలేదు. ఆరాక్షసులు ఎర్కోలీని వళ్ళు హూనం అయ్యేటట్లు చితకపొడిచి, చచ్చిపోయాడనుకొని, వదలివేశారు.

కాని ఎర్కోలీచావలేదు అతడుతలపెట్టిన ఉద్యమమూ చావలేదు! చావదు కూడా! 22 యేండ్లుగా ఎర్కోలీ ప్రవాసంలోఉంది. కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడుపుతూ వచ్చాడు. ఇతడు 18 యేండ్లు సోవియటు యూనియన్‌లోనే జీవితం గడిపినట్లు ఒక గాథ ఉంది. కాని, వాస్తవంగా అతడు సోవియటులో ఉన్నది దాదాపు ఆరుసంవత్సరాలు ఉంటుందేమో. 8 ఏండ్లు పారిస్‌లో ఉన్నాడు. స్పెయిన్ యుద్ధకాలంలో రెండేండ్లు అక్కడ ఉన్నాడు. అనేక సంవత్సరాలు మధ్యయూరప్‌లో ప్రవాసజీవితం గడిపాడు.

డిమిట్రాఫ్‌తో

డిమిట్రాఫ్‌తోపాటు ఈయనకూడా అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శులలో ఒకడుగా ఎన్నుకోబడ్డాడు. ఇతని రాజకీయ పరిజ్ఞానం సాటిలేనిది. ఈ కార్యభారాన్ని వహించుతూ అతడనేక ఉద్యమాలను నడిపాడు.

1935 లో అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు జరిగింది. అది ఫాసిస్టు ప్రమాదాన్ని గుర్తించి, హెచ్చరించింది. దానిలో డిమిట్రాఫ్, ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రజాశక్తులన్నిటినీ ఒక ఐక్యసంఘటనగా చేయాలని ప్రబోధించాడు. మరొక ప్రపంచ మహాసంగ్రామం వచ్చేటట్లువుంది. దానిని రాకుండా అరికట్టాలంటే, కార్మికవర్గం ఎలాంటి పద్ధతులవలంబించాలో, ఎర్కోలీ ప్రబోధించాడు. ఆ విధంగా ఆకాంగ్రెసులో, ప్రపంచ కార్మికవర్గపంథాను వీరిద్దరూ చూపించారు.

1936 లో ప్రజాస్వామ్యప్రభుత్వం తరపున పోరాడటానికి, ఎర్కోలీ స్పెయిన్ వెళ్లాడు. అభివృద్ధి శక్తులకూ, అభివృద్ధి నిరోధకశక్తులకూ స్పెయిన్ రంగభూమి అయింది. రాజకీయంగాను, సైనికంగాను, తమతమ బలాలను ఈ రెండుశక్తులూ, పరీక్షించుకొన్నాయి. అంతర్జాతీయంగా పేరుగడించిన అనేక రాజకీయవేత్తలను, సైనిక ప్రముఖులను నడుపవలసినబాధ్యత ఎర్కోలీ పైబడింది. అతనితో ఆనాడు పనిచేసినవారిలో ముఖ్యులు:

మార్షల్ టిటో (యుగోస్లావియా స్వాతంత్ర్య నాయకుడు.) ఆంద్రీమార్టీ. (ఫ్రెంచి కమ్యూనిస్టునాయకుడు, గతయుద్ధంలో నల్లసముద్రంలో నావికతిరుగుబాటు గావించిన యోధుడు), గాలో వివిధ దేశాలనుండి వచ్చిన ఫాసిస్టు వ్యతిరేకయోధు లందరూ కలసి పోరాడి "ఇంటర్నేషనల్ బ్రిగేడ్"కు ఇనస్పెక్టర్ జనరల్‌గా పనిచేశాడు), సుప్రసిద్ధ స్పానిష్ వీరనారి పాషనారా, ప్రస్తుత యుద్ధంలో అఖండఖ్యాతి గాంచిన మార్షల్ జుకావ్.

అనేకమంది ఇటలీయోధులు, స్పెయిన్‌లో "గారిబాల్డీ బ్రిగేడ్" ను ఏర్పరచి, ప్రజాస్వామ్య ప్రభుత్వం తరపున పోరాడారు. ముస్సోలినీ దురాక్రమణను నిజమైన ఇటలీ స్వాతంత్ర ప్రియులెవ్వరూకోరడంలేదని వారు రుజువుచేశారు. ముస్సోలినీ ఇటలీకి తెచ్చిన కళంకాన్ని తుడిచివేయ నిశ్చయించారు. ఆకాలంలో ఎర్కోలీ కృషి ఫలితంగా,ఇటాలియన్లెందరో మంచి రాజకీయ, సైనిక నాయకులుగా తయారయ్యారు.

స్పెయిన్‌నుండి నిష్క్రమణ

స్పెయిన్ యుద్ధావసానకాలంలో,ఎర్కోలీ అరెస్టయ్యాడు. రోజురోజూ మృత్యువుకోసం ఎదురుచూస్తున్నాడు. కాని ఇట్టి మహాయోధుని, మహానాయకుని, పోగొట్టుగొనగలరా? ప్రజాస్వామ్య ప్రభుత్వసేనలు కొన్ని టాంకులనుప్రోగుచేసి, జైలును చుట్టుముట్టి, ఎర్కోలీని విడిపించగలిగాయి. అప్పుడు ఫ్రాంసుకు పారిపోయి, అక్కడనుండి తిరిగి స్పెయిన్ వచ్చి, ప్రజాస్వామ్యప్రభుత్వం పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లాడు. ఆఖరు గడియవరకు స్పెయిన్‌లో పోరాడాడు. ఇక లాభం లేదని తోచాక, స్పెయిన్‌ను వదలిపెట్టి పోవాలనుకున్నాడు. కొద్దిమంది యోధులతో గలిసి ఒక విమానాశ్రయాన్ని చుట్టుముట్టి, 3 విమానాలను వశంచేసికొని మాస్కోకు పారిపోయాడు.

ప్రస్తుతయుద్ధం ప్రారంభమయ్యేసరికి, అంటే 1939 సెప్టెంబరు 1 వ తేదీన, ఎర్కోలీ పారిస్‌లో ఉన్నాడు. ఎర్కోలీని అప్పటి అభివృద్ధినిరోధక ప్రభుత్వం అరెస్టుచేసింది. క్రూరంగా చావమోదారు పోలీసులు. నాజీలు ఫ్రాంసుపై కొద్దిరోజులలో దండయాత్ర చేస్తారనగా, ఎర్కోలీ జైలునుండి తప్పించుకుపోయాడు. ఎలా తప్పించుకుపోయాడో, ఆ సమయంలో ఎన్నిబాధలు పడ్డాడో, ఎన్ని వీరకృత్యాలు గావించాడో, నేటికి ఎవరికి కూడా తెలియదు.

ఫాసిస్టు మారణహోమంలో బూదిదయైన ఇటలీకొక ఆశారేఖగా ప్రజాఉద్యమం బయల్దేరింది. ఆఉద్యమాన్ని అసమాన ప్రతిభాసామర్థ్యాలతో నడుపుతున్నాడు ఎర్కోలీ. ఇటలీ మంత్రివర్గంలో ఉపప్రధానిపదవిని స్వీకరించి, అభివృద్ధినిరోధకులు, సామ్రాజ్యవాదులు తెచ్చిపెట్టే చిక్కులనుండి తనమాతృదేశాన్ని రక్షిస్తున్నాడు. ఇటలీ సంపూర్ణ విముక్తికి, ప్రపంచ ప్రజాస్వాతంత్ర్యానికి కృషిచేస్తున్న స్వాతంత్ర్యయోధులలో, మహానాయకులలో, ఎర్కోలీ ప్రధానస్థాన మలంకరిస్తున్నాడు.

కంచు కాగడా

నవంబరు 29 వ తేదీ "ఆంధ్రప్రభ"లో "సుప్రసిద్ధ కాంగ్రెసువాది భూపతి కోటేశ్వరరావు ఉపన్యసించాడు" అనేవార్త ప్రకటించబడింది. కాంగ్రెసువాదులు జరుపుతున్న సభలలో యీతడుపన్యసించినట్లుగా మరెన్నో వార్తలు పత్రికలలో వస్తున్నాయి. ఎవరీ "సుప్రసిద్ధుడు"? ఇతడు కాంగ్రెసువాడేనా? నిజంగా?

★

అది 1940 వ సంవత్సరం చివరిభాగం. కమ్యూనిస్టుపార్టీ రహస్యంగా పనిచేస్తున్న రోజులు అవి. గుడివాడ రైల్వే ప్లాట్‌ఫారం మీద పోలీసుల హడావిడి హెచ్చుగావుంది. జేబునిండా కాగితాలతో దాబుసరిగా తిరుగుతున్న ఒక యువకుణ్ణి పట్టుకొని సోదా చేశారు. నిషిద్ధకరపత్రాలు, 'స్వతంత్ర భారత్' అనే రహస్యపత్రిక, దొరికాయి. తీసుకెళ్ళి సబ్‌జైలులో లాకప్‌చేశారు.

జైలులో 15 రోజులుంచి విడుదలచేశారు! నిషిద్ధవాఙ్మయంతో దొరకడమా? కేసు పెట్టకుండా వదలడమా? ఇందులో ఏదో మోసముంది! జాగ్రత్తవహించాలి! అనినిశ్చయించుకుంది కమ్యూనిస్టుపార్టీ. ఆయువకుని పార్టీలోనుంచి సస్పెండుచేసింది. వెలిలోపెట్టి, నిఘావేసి, పరీక్షించసాగింది. అతగాడే యీభూపతి కోటేశ్వరరావు!!

★

వెలిలోవుంటే, దగా చేయలేదు, నమ్మకం కలిగించాలిగదా! వెలి పోగొట్టుకోవాలిగదా! 1941 స్వాతంత్ర్య దినోత్సవం వచ్చింది. ఇందుకెంత అవస్థపడ్డాడో చూడండి. కమ్యూనిస్టుపార్టీతరపున జనవరి 26వ స్వాతంత్ర్యంకోరే భారతప్రజల పండుగ బ్రహ్మాండంగా జరిగింది. సభలో భూపతి తీవ్రంగా మాట్లాడాడు. ప్రభుత్వం అరెస్టుచేసి, కేసు పెట్టింది. 9 నెలలు శిక్ష. ఆలిపురం క్యాంపు జైలు.

1941 ఆఖరినెలలో విడుదలయ్యాడు. శిక్ష అనుభవించి వచ్చినా, పార్టీనిఘా అలాగే వుంది. ఖచ్చితంగా నియమిత ప్రదేశాలలో అతన్ని వుంచింది. ప్రవర్తన పరీక్ష చేయసాగింది. కామ్రేడ్స్‌లో ఒకరిమీద మరొకరికి చాడీలు చెప్పడం మొదలుపెట్టాడు. నిలవదీసి రుజువులడిగితే, పచ్చిఅబద్ధాలెన్నో బయటపడ్డాయి. ఇదంతా పార్టీలో కలతలుపెట్టే [illegible]క్షణాలని తేలింది.

దీనితో, వెనుకటి అనుమానాలు మళ్ళీ ముందుకు వచ్చాయి. నిఘా మరింత ఎక్కువ చేశారు. అసలుగుట్టు బయటపడింది!

పోలీసు ఉద్యోగులకు వీడు సమాచారాలు తెలుపుతున్నాడని తేలింది. అందుకొరకు డబ్బు పుచ్చుకొంటున్నాడని స్పష్టపడింది. కామ్రేడ్స్ నిగ్గదీశారు. భూపతయ్య లబో లబో! మని యేడ్చాడు. డబ్బుపుచ్చుకున్న మాట నిజమేనని ఒప్పుకొన్నాడు. కాని అది పోలీసువాళ్ళని దగాచేద్దామనే లక్ష్యంతో చేశానని సమర్థించుకో చూశాడు!

ఏ మూర్ఖుడు నమ్ముతాడీ వాదన? డబ్బుకు గడ్డితినేవాడికి పార్టీలో స్థానం లేదన్నారు కామ్రేడ్స్. వెంటనే పార్టీలోనుంచి తొలగించివేశారు.

1942 ఏప్రిల్‌లో జరిగిందీ పని. నాటితో కమ్యూనిస్టుపార్టీతో యీ ద్రోహికి తెగతెంపులయింది.

★

అవి 1942ఆగస్టురోజులు.జాతీయనాయకులను ఆకస్మికంగా అరెస్టుచేసి, ప్రభుత్వం దెబ్బగొట్టింది. ప్రజలక్రోధం మిన్నుముట్టింది. దెబ్బగొట్టబడిన కాంగ్రెసు దేశభక్తులు పోరాటం సాగించాలని తహతహలాడసాగారు. ప్రభుత్వం కాంగ్రెసువాదులను విపరీతంగా అరెస్టుచేయసాగింది.

భూపతికి యిది భలే అవకాశం! కాంగ్రెసు దేశభక్తుల బురఖా తగిలించుకున్నాడు. అటునుంచీ యిటునుంచీ, చేతినిండా కావలసినంత డబ్బు! కోరిన సూట్లు! రోజుకొక వేషం! అంతా పైలా పచ్చీస్!!

మాటాడితే 'మార్క్సు - లెనిన్' కోతలు! "అదిగో జపాన్ దాడి! యిదిగో టోకో సైన్యాలు! పట్టాలు తీయండి! తీగలు తెంచండి! అదే విప్లవం. సామ్రాజ్య యుద్ధాలను అదునుగా తీసుకొని, లెనిన్ విప్లవం తెమ్మన్నాడు" అని ప్రచారం చేశాడు. కరువుతో బాధపడే బీదలకు దోపిడీలు చేయమని ఉపదేశించాడు భూపతయ్య. "పట్టాలు పీకడం కాంగ్రెసు కార్యక్రమంకాదు. కాంగ్రెసు మిత్రమండలి విజయమే కోరింది. జపాన్ దుండగీడులను తరిమివేయాలి. కరువునుంచి ప్రజలను రక్షించాలి" అని చెప్పిన కమ్యూనిస్టులపై ద్వజమెత్తాడు. దేశద్రోహులని వారిని నిందించాడు.

అమాయక చక్రవర్తులైన కొందరు కాంగ్రెసు వాదులు భలేవాడు దొరికా డనుకొన్నారు. ఎంతచెడ్డా, కమ్యూనిస్టు పార్టీలో నుంచి వచ్చాడుగా! అమలవకాలి! మహమంచి ఎత్తులు వేస్తున్నా డనుకొన్నారు. కమ్యూనిస్టులను బాగా తిడుతున్నాడని సంతసించారు.

ఎందరో దేశభక్తులు అరెస్టయ్యారు. శిక్షలు పడ్డాయి. కాని భూపతికిమాత్రం కావలసినంత స్వేచ్ఛ! కాంగ్రెసువాదులతోపాటు అరెస్టు చేసినా, వెంటనే విడుదల! ఉదాహరణకు 1943 ఆగస్టులో పెనమకూరులో యింకో ముగ్గురితో పాటు అరెస్టుచేశారు. ఇతన్ని మాత్రం వెంటనే వదలారు. కొందరుకాంగ్రెసువాదులతోపాటు అరెస్టుచేసినా విడుదల చేశారు. మరి కొన్నాళ్ళకు ఈ విధంగా ఈయన ఆట సాగిపోయింది.

★

1943 సెప్టెంబరునెలలో భూపతి జపాను అనుకూలపరిచారాన్ని బట్టబయలు చేస్తూ "ప్రజాశక్తిలో"వ్యాసాలు(మిగతా 3వ పేజీలో)

END OF ISSUE